మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శనివారం | 20-09-2025 | సంపుటి : 14 | సంచిక :105 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Saturday | 20-09-2025 | Volume :14 | Issue:105 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## కేటీఆర్, లోకేష్ భేటీపై సీఎం రేవంత్‌రెడ్డి

# షాకింగ్ కామెంట్స్



ఢిల్లీ, సెప్టెంబర్ 19 (నమస్తే హైదరాబాద్) మాజీ మంత్రి కేటీఆర్ ఏపీ మంత్రి నారా లోకేష్ కలుసుకోవడంపై తాను కామెంట్ చేయలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వారిద్దరూ కలుకోవడం వారి వ్యక్తిగత అంశమని సీఎం తెలిపారు. లోకేష్‌ను కేటీఆర్ తమ్ముడని అంటున్నారని.. మరి చంద్రబాబు నాయుడు జైలుకు వెళ్లిన సమయంలో రోడ్లపైకి వచ్చిన వారిని ఎందుకు కొట్టారో చెప్పాలని ప్రశ్నల వర్షం కురిపించారు. చంద్రబాబును జైల్లో ఉంచినప్పుడు కేటీఆర్ ఎక్కడికి వెళ్లారని నిలదీశారు. ఇవాళ(శుక్రవారం) ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణ పర్యటనకు వచ్చిన సందర్భంలో రీజనల్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని.. ఇంతవరకూ ఎందుకు నెరవేర్చట్లేదని ప్రశ్నించారు. యూరియా కొరత కూడా రాజకీయ సృష్టే అని ఆరోపించారు. తెలంగాణలో హైడ్రా ఎందుకు తెచ్చామో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసునని చెప్పుకొచ్చారు. కేసీఆర్, కేటీఆర్‌కి వ్యక్తిగత ప్రయోజనాలు ఉన్నాయని.. అందుకే హైడ్రాపై ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్ మెట్రో బాధ్యత నుంచి ఎల్ అండ్ టీ తప్పుకుంటామని అంటోందని, అది కేసీఆర్ చేసిన తప్పిదమేనని విమర్శించారు. ఇప్పటివరకు ప్రభుత్వానికి ఎల్ అండ్ టీ సంస్థ ఎందుకు వివరణ ఇవ్వలేదని నిలదీశారు సీఎం రేవంత్‌రెడ్డి.



## మైనారిటీల సంక్షేమం కోసం

# తెలంగాణలో రెండు కొత్త పథకాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (నమస్తే హైదరాబాద్) తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ రెండు కొత్త పథకాలు ప్రారంభించింది. మైనారిటీల సంక్షేమం కోసం ఈ రెండు కొత్త పథకాలు ఉద్దేశించారు. 'ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన' పేరుతో.. ఒంటరి మహిళలు, వితంతువులకు రూ.50వేలు ఆర్థిక సాయం ఈ పథకం ద్వారా అందిస్తారు.ఇక, రెండోది.. 'రేవంతన్నా కా సహారా' కింద ఫకీర్, దూదేకుల వంటి.. వెనుకబడిన మైనారిటీ వర్గాలకు రూ.లక్ష గ్రాంట్‌తో మోపెడ్స్ అందిస్తారు. ఈ పథకాలకు అక్టోబర్ 6 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నట్లు నిరూపిస్తూ ఈ రెండు కొత్త సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. ఈ పథకాలను ఇవాళ (శుక్రవారం) సెక్రటేరియట్‌లో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ పథకాలు మైనారిటీ వర్గాల్లోని వితంతువులు, విడాకులు పొందిన మహిళలు, అనాథలు, అవివాహిత మహిళలు, ఫకీర్, దూదేకుల వంటి వర్గాలకు సహాయం అందిస్తాయి.

ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన: ఈ పథకం కింద వితంతువులు, విడాకులు పొందిన మహిళలు, అనాథలు, అవివాహిత మహిళలకు రూ. 50,000 సహాయం అందిస్తారు. వారు చిన్నచిన్న వ్యాపారాలు ప్రారంభించడానికి, స్వయం ఉపాధి కల్పించుకోడానికి ఇది ఉపయోగపడుతుంది.

'రేవంత్ అన్న కా సహారా': ఈ పథకం కింద, ఫకీర్, దూదేకుల వర్గాలకు రూ. 1 లక్ష సహాయం అందిస్తారు. వాళ్లు మోపెడ్స్ (ద్విచక్ర వాహనాలు) కొనుగోలుకు సాయం అందిస్తారు. ఫలితంగా వారు తమ జీవనోపాధిని మెరుగుపర్చుకోవడానికి ఈ పథకం సహాయపడుతుంది.

ఈ పథకాలకు రూ.30కోట్లు నిధులు కేటాయించారు. రిజిస్ట్రేషన్ సెప్టెంబర్ 19, 2025 నుంచి అక్టోబర్ 6, 2025 వరకు జరుగుతుంది. ఆసక్తి ఉన్నవారు %https://tgobmms.cgg.gov.in% వెబ్‌సైట్ ద్వారా అప్లై చేయవచ్చు. ఈ పథకాల ప్రారంభోత్సవంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. 'మా ప్రభుత్వం మైనారిటీ వర్గాల్లోని అందరికి సమగ్ర సంక్షేమాన్ని అందించడానికి కట్టుబడి ఉంది. ఈ పథకాలు వారి జీవితాల్లో మార్పును తీసుకొస్తాయి' అని పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్‌పై ఫోకస్



హైదరాబాద్, సెప్టెంబర్ 19 (నమస్తే హైదరాబాద్) జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానాన్ని వరుసగా మరోసారి కైవసం చేసుకోవాలని బీఆర్ఎస్ అగ్రనాయకత్వం భావిస్తోంది. అందుకోసం ఆ పార్టీ అగ్రనేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. నియోజకవర్గంలోని డివిజన్ స్థాయి నేతలతో వరుసగా భేటీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఉదయం 11.00 గంటలకు తెలంగాణ భవన్‌లో ఎర్రగడ్డ డివిజన్‌లోని స్థాయి బూత్ కమిటీలతో ఆయన సమావేశం కానున్నారు. ఈ ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై వారికి కేటీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. ఇప్పటికే వెంగళరావు నగర్, రహమత్ నగర్‌లలోని పార్టీ కేడర్‌తో కేటీఆర్ సమావేశమైన విషయం విదితమే. అలాగే సదరు నియోజకవర్గంలోని డివిజన్లకు ఇన్‌ఛార్జ్‌లను ఇప్పటికే బీఆర్ఎస్ అగ్రనాయకత్వం నియమించిన సంగతి తెలిసిందే.అదీకాక అసెంబ్లీ ఎన్నికల్లో జీహెచ్ఎంసీ పరిధిలో బీఆర్ఎస్ తన సత్తా చాటిన సంగతి తెలిసిందే. దీంతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికల్లో విజయం సాధించాలని అధికార కాంగ్రెస్ పార్టీ కృత నిశ్చయంతో ఉంది. అందుకోసం.. ఆ దిశగా అడుగులు వేస్తోంది. అంతేకాకుండా.. ఈ ఉప ఎన్నిక ఫలితం ప్రభావం త్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికలపై ఉంటుందని అన్ని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఉప ఎన్నికను అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.మరోవైపు అభ్యర్థి ఎంపికపై ఇప్పటికే ఆ యా పార్టీల అధినేతలు ఒక నిర్ణయానికి వచ్చారని.. త్వరలో ప్రకటిస్తారనే ప్రచారం సాగుతోంది. బీఆర్ఎస్ పార్టీ మాగంటి గోపినాథ్ భార్య సునీతను బరిలో దింపాలని ఇప్పటికే నిర్ణయించినట్లు ఒక చర్చ జరుగుతుంది. ఇక అధికార కాంగ్రెస్ మాత్రం.. అభ్యర్థిని పార్టీ అధిష్టానం ఎంపిక చేస్తుందంటూ ఇటీవల సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించిన విషయం విదితమే.

2023లో తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపినాథ్ ఘన విజయం సాధించారు. గతంలో ఆయన ఇదే నియోజకవర్గం నుంచి పలు మార్లు గెలుపొందారు. అయితే అనారోగ్య కారణంగా ఆయన ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఈ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది.

# ఈటల రాజేందర్ సంచలన ట్వీట్



హైదరాబాద్, సెప్టెంబర్ 19 (నమస్తే హైదరాబాద్) తాను పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారంపై మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ పెట్టిన ఈటల రాజేందర్.. మీడియా, సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను పార్టీని వీడుతున్నానని పదే పదే వస్తున్న ఊహాగానాలను కొట్టిపారేశారు. ఈ సందర్భంగా మీడియా, సోషల్ మీడియా, న్యూస్ పేపర్లలో రాస్తున్న కథనాలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తాను మాటలు మార్చేవాడిని కాదని.. పార్టీలు మార్చే వ్యక్తిని కాదని తేల్చి చెప్పారు. ఇప్పటికైనా తనపై పార్టీ మార్పుపై వస్తున్న ఆరోపణలు, అసత్యాలు ఆపాలని విజ్ఞప్తి చేశారు.ఎక్స్‌లో ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టిన ఈటల రాజేందర్.. 'మీడియా, వార్తాపత్రికలు, యూట్యూబ్ ఛానల్ వారికి విజ్ఞప్తి. నేను పార్టీ మారుతున్నానంటూ కొన్ని మీడియా, వార్తాపత్రికలు మరియు యూట్యూబ్ ఛానల్ లలో వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నాను. బురద చల్లి కడుక్కోమనటం.. బట్ట కాల్చి మీద వేయడం.. మంచిది కాదు. నేను మాటలు మార్చే, పార్టీలు మారే వ్యక్తిని కాదు. పార్టీలు మారడం బట్టలు మార్చుకున్నంత ఈజీ కాదు. పార్టీ మారడం జీవితంలో గొప్ప నిర్ణయంగా ఉండాలి.. గొప్ప కారణం ఉండాలి. టీఆర్ఎస్ నుంచి కూడా బయటికి పంపిస్తే వచ్చాను తప్ప నా అంతట నేను రాలేదు. నన్ను అక్కున చేర్చుకున్న పార్టీ బీజేపీ. పార్టీ మారుతున్నానంటూ రాస్తున్న వార్తలను, చేస్తున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. పదే పదే శీల పరీక్ష చేయడం మంచిది కాదు. వ్యక్తిత్వ హననం చేయకండి. ఇక మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను. మీ.. ఈటల రాజేందర్, ఎంపీ' అంటూ తన ఆవేదనను సోషల్ మీడియా వేదికగా వ్యక్తం చేశారు.అయితే తెలంగాణ రాజకీయాల్లో కీలక నేతగా ఉన్న ఈటల రాజేందర్.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఆ పార్టీ సస్పెండ్ చేయడంతో బీజేపీలో చేరారు. కానీ ఈటల రాజేందర్‌కు బీజేపీలో సరైన గుర్తింపు దక్కడం లేదని, హైకమాండ్ ఆయనకు సరైన ప్రాధాన్యం కల్పించడం లేదనే ఊహాగానాలు వినిపించాయి. ఇక బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా బీసీకి అవకాశం కల్పిస్తారనే వార్తలు వచ్చినపుడు.. ఆ పదవిని ఈటల రాజేందర్‌కు కట్టబెట్టాలనే డిమాండ్లు కూడా వినిపించాయి. కానీ బీజేపీ అధిష్ఠానం రాంచందర్‌రావు వైపు మొగ్గుచూపింది. దీంతో ఆయన పార్టీ మారాలని నిర్ణయించుకున్నారనే వార్తలు వచ్చాయి.కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తారని.. తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరతారనే ప్రచారం సోషల్ మీడియాతోపాటు మీడియాలోనూ జరిగింది. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే అనేక సార్లు ఈటల రాజేందర్ క్లారిటీ ఇచ్చినా.. ఈ ప్రచారం మాత్రం ఆగలేదు. దీంతో తాజాగా ఆయన సోషల్ మీడియా వేదికగా మరోసారి తాను పార్టీ మారడం లేదంటూ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ సర్కార్‌పై హరీష్ సెటైరికల్ కామెంట్స్



2 లో

# అర్బన్ మావోయిస్టులా మాట్లాడుతున్న రాహుల్



2 లో

# అర్బన్ మావోయిస్టులా మాట్లాడుతున్న రాహుల్

ముంబై: కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ పై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ నేత అర్బన్ మావోయిస్టులా మాట్లాడుతున్నారని తప్పుపట్టారు. ప్రజాస్వామికంగా ఎన్నికైన ప్రభుత్వానికి వ్యతిరేకంగా 'జన్ జెడ్'ను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ గురువారంనాడు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఒక ట్వీట్ చేసారు. దేశంలోని యువత, విద్యార్థులు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, ఓటు చోరీని అడ్డుకోవాలని కోరారు. ఈ పోరాటంలో తాను వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు.దీనిపై ఫడ్నవిస్ స్పందిస్తూ, జన్ జెడ్‌ను రెచ్చగొట్టి ప్రజాస్వామికంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని కూలదోయాలని రాహుల్ కోరుకుంటున్నారని, ఇది ఓటు చోరీ కాదని, ఆయన మెదడును ఎవరో చోరీ చేశారని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం పట్ల నమ్మకం లేని అర్బన్ మావోయిస్టుల తరహాలో ఆయన మాట్లాడుతున్నారని, రాహుల్ అనుచరులు కూడా అర్బన్ మావోయిస్ట్ భావజాలంతోనే మాట్లాడుతున్నారని ఆరోపించారు. అయితే ఇండియాలోని 'జన్ జెడ్'కు రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉన్నాయని, స్టార్టప్, టెక్నాలజీ రివల్యూషన్‌ను లీడ్ చేస్తున్నారని చెప్పారు. రాహల్ గాంధీకి యువతపై కానీ, దేశంలోని సీనియర్లపై కానీ ఎలాంటి అవగాహన లేదని విమర్శించారు.

# కాంగ్రెస్ సర్కార్‌పై హరీష్ సెటైరికల్ కామెంట్స్

హైదరాబాద్, సెప్టెంబర్ 19: కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి అధికార, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధం నడుస్తూనే ఉంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం అంతా అవినీతిమయం అని అధికార పక్షం నేతలు, మంత్రులు ఆరోపిస్తుండగా.. ఎలాంటి అవినీతి లేదంటూ ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు మాటల బాణాలు దూసుకుంటూనే ఉన్నారు. తాజాగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మరోసారి కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి ఎక్స్ వేదికగా స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై సెటైరికల్ కామెంట్స్ చేశారు. హరీష్ రావు ట్వీట్

'మేడిగడ్డ టు మల్లన్న సాగర్ – మొత్తం ప్రాజెక్ట్ ఖర్చు రూ. 84,000 కోట్లు అయితే.. జస్ట్ తమ్మిడి హెట్టి టు ఎల్లంపల్లి కి రూ. 35,000 వేల కోట్లట! కాళేశ్వరం పథకంతో 37 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు ఇవ్వాలనేది లక్ష్యం అయితే, ప్రాణహిత– చేవెళ్ల ప్రాజెక్టుతో కేవలం 4.47 లక్షల ఎకరాలకే సాగు నీరట! కాళేశ్వరంలో నీటి వినియోగం 240 అయితే, ప్రాణహిత చేవెళ్లలో 80 మాత్రమేనట కాళేశ్వరం ప్రాజెక్టుతో పోల్చితే మూడో వంతు ఖర్చు చేస్తూ, పదోవంతు ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వరట! 35 వేల కోట్లు ఖర్చు చేసి, కేవలం 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలనే ఆలోచన అద్భుతం. అమోఘం. కాంగ్రెస్ ప్రభుత్వ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ఇది మరో నిదర్శనం. ఇది కదా అసలైన మార్పంటే?' అంటూ మాజీ హరీష్‌రావు ట్వీట్ చేశారు.

# పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత : కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్



ఉప్పల్, సెప్టెంబర్ 19 ( నమస్తే హైదరాబాద్): చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ శుక్రవారం జిహెచ్ఎంసి ఎంటమాలజీ డిపార్ట్మెంట్ సిబ్బందితో కలిసి పలు కాలనీలలో బస్తీలలో వర్షాకాలంలో నీటి నిల్వలను దృష్టిలో ఉంచుకొని దోమల నివారణ రసాయనాలను పిచికారి చేయించడం జరిగింది.

అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా వారు నివసిస్తున్న పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత వారిపై ఉన్నదని జిహెచ్ఎంసి ఎంటమాలజీ సిబ్బంది కూడా డెంగ్యూ జ్వరాలు వస్తున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలలో గుర్తించి రసాయనాల పిచికారీ కచ్చితంగా క్రమం తప్పకుండా చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈ నరేష్ రెడ్డి, సూపర్వైజర్ అజయ్ మరియు ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో అండ్రా ప్రసాద్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు :



**నమస్తే హైదరాబాద్):** నేడు అనగా శనివారం పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరం పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశాలతో ఏర్పాటు చేస్తున్నట్లు పెదకూరపాడు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ అన్డ్రా ప్రసాద్ తెలిపారు స్వస్తి నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పెదకూరపాడు గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు పెదకూరపాడు మండలంలోని కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని కార్యక్రమానికి విజయవంతం చేయాలని అన్నారు

# ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకొని కమిటీ హాల్, పార్క్ నిర్మాణం చేయాలని జిల్లా కలెక్టర్ ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 19 ( నమస్తే హైదరాబాద్):** మేడ్చల్– మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరీ, ని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ తో కలిసి మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకుని ప్రజలకు ఉపయోగపడే కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కలెక్టర్ ను కలిశారు. నెహ్రూ నగర్ కాలనీకీ ఎదురుగా, ఎన్ ఎఫ్ సి కంపెనీ ప్రహరీగోడను అనుకోని ఉన్న టి ఎస్ ఐ ఐ సి సంబంధించిన మల్లాపూర్ గ్రామ సర్వే నెం 44, 45 లో ఎన్ ఎఫ్ సి వారు వదిలినటువంటి నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలము కబ్జాలకు గురవుతున్నదని, స్థలాన్ని అప్పట్లో టి ఎస్ ఐ ఐ సి మౌలాలి ఐలా వారికీ ప్రభుత్వం వారు అప్పగించాడము జరిగిందని ఆయన తెలిపారు. నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకొని స్థానిక కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాలు, పార్కును అభివృద్ధి చేస్తే స్థానిక ప్రజలకు చాల ఉపయోగకరంగా ఉంటుందని, స్థానిక ప్రజల కోరిక మేరకు తమరిని కోరడమైనదని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఎన్ ఎఫ్ సి అనుకోని కడుతున్న ప్రవారీ గోడ నీ ఆపాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బోదాసు లక్ష్మి నారాయణ, నాగారం బాబు, దుర్గయ్య, నాగారం చంద్ర శేఖర్ రాపోల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ జన్మదినం...స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకొని నిర్వహిస్తున్న సేవ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు మీన లాల్ సింగ్ అధ్యక్షతన గోపనపల్లి తండాలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొని పరిసరాలను శుభ్రపరిచి, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ క్లీన్ ఇండియాను సాధించాలన్న సత్సంకల్పంతో భారత ప్రధాని నరేంద్ర మోదీ 2014 అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ మిషన్కు శ్రీకారం చుట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీప్,రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంతు నాయక్ సీనియర్ నాయకులు మీన లాల్ సింగ్, నరసింహారావు, శేఖర్, సుమన్, తిరుపతి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీను, రాజు, కృష్ణ నాయక్, గోవింద్, విజయ్, కళ్యాణ్, విశాల్ సింగ్ స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 23న లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నా ను జయప్రదం చేయండి



**ఉప్పల్,సెప్టెంబర్ 19 ( నమస్తే హైదరాబాద్):** భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులను వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దంటూ ఈ నెల 23వ తేదీన మంగళవారం అంజయ్య భవన్ లేబర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం ఉప్పల్ లారీల అడ్డ దగ్గర లోడింగ్ అన్లోడింగ్ కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు పి. గంగారాం మాట్లాడుతూ ప్రభుత్వమే లేబర్ ఆఫీసర్ లే వెల్ఫేర్ బోర్డు స్కీములను చూసుకోవాలని ప్రైవేటు వాళ్లకు ఇవ్వద్దని డిమాండ్ చేశారు.

నిబంధనలకు విరుద్ధంగా ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన 346 కోట్లు తిరిగి వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలని, జీవో నెంబర్ 12 ను సవరించి వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని కోరారు.

వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని వెంటనే నియమించి బోర్డు నిధులు దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేయాలి పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ కి వెంటనే నిధులు విడుదల చేసి స్థానిక అడ్డాల దగ్గర కనీస అవసరాలు షేడ్స్ మంచినీళ్లు టాయిలెట్ సౌకర్యాలు కల్పించాలన్నారు.

భవన నిర్మాణ రంగ కార్మికులకు డబల్ బెడ్ రూమ్స్ ఇండ్లు, 60 ఏళ్లు నిండిన కార్మికునికి ప్రతినెల పదివేల రూపాయలు పెన్షన్ ల వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని లేబర్ కమిషనర్ ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు నాయకులు రమేష్, లక్ష్మణ్, ప్రసాద్, నాగరాజ్, కృష్ణారెడ్డి, వీరేష్, రవి, శ్రీనివాస్, నారాయణ,రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ఏర్పాటు

## – ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు





**ఉప్పల్ సెప్టెంబర్ 19 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ జన్మదినం నుండి మహాత్మాగాంధీ , లాల్ బహదూర్ శాస్త్రి ల జన్మదినం అయిన అక్టోబర్ రెండు వరకు పదిహేను రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నిర్ణయించడం జరిగిందన్నారు ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ రకాల వైద్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రామ్ చందర్ రావు అన్నారు.మహిళా అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషమని, ఇలాంటి శిబిరాలను ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, సుభాష్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు మల్లారెడ్డి ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణిందర్ తదితరులు పాల్గొన్నారు

## సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించిన ఘట్ కేసర్ పోలీసులు



**ఘట్ కేసర్ సెప్టెంబర్ 19 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్ కేసర్ మున్సిపల్ పరిధి లోనీ ఏదులాబాద్ రోడ్ లో సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించిన పోలీసులు, ఈ సందర్భంగా వారు ప్రజలకు సైబర్ ఫ్రాడ్ కి గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఎవరికి తమ వ్యక్తిగత విషయాలు తెలియచేయొద్దు అని, ఓ టీ పీ ఎవరికి చెప్పకూడదు అని, తమ ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో అపరిచితులకు పంపవద్దని తెలియజేశారు.

## తెలంగాణ-కజకిస్తాన్ మధ్య కీలక ఒప్పందం.. గవర్నర్‌తో కజకిస్తాన్ రాయబారి భేటీ



భారతదేశంలోని కజకిస్తాన్ రిపబ్లిక్ గౌరవ రాయబారి అజామత్ యెస్కారయేవ్ సెప్టెంబర్ 18, 19 తేదీలలో హైదరాబాద్‌కు అధికారిక పర్యటనకు వచ్చారు. వాణిజ్యం, పెట్టుబడి, ఆరోగ్య సంరక్షణ, విద్య, పునరుత్పాదక ఇంధనం, కనెక్టివిటీ రంగాలలో కజకిస్తాన్ రిపబ్లిక్–తెలంగాణ రాష్ట్రం మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో ఈ పర్యటన ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.

తన పర్యటన సందర్భంగా, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను రాజ్ భవన్‌లో ఆయన కలుకున్నారు. ఈ సమావేశంలో, తెలంగాణ–కజకిస్తాన్ మధ్య వాణిజ్యం, పెట్టుబడులలో జరుగుతున్న పరిణామాలను గవర్నర్ వివరించారు. కీలక రంగాలలో సహకారం కోసం ఉన్న అపారమైన అవకాశాలను ఆయన వివరించారు. అనంతరం హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లోని కజకిస్తాన్ రిపబ్లిక్ గౌరవ కాన్సులేట్‌ను ఆయన సందర్శించారు. నగరంలోని ప్రముఖ సంస్థలు, కార్పొరేషన్ల ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమావేశాలను నిర్వహించారు.

%మీాచీ% ప్రయోగశాలలు %–% ఔషధ సహకారాన్ని పెంపొందించడానికి కజకిస్తాన్‌లో యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రీడియంట్స్ (%ూూ×%) తయారీ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడంపై చర్చలు జరిపారు. హైదరాబాద్‌ను ప్రపంచ ఆరోగ్య సంరక్షణ కేంద్రంగా గుర్తించడం, అపోలో హాస్పిటల్స్, %ఖ×మీా% హాస్పిటల్స్, నెఫ్రోప్లస్ ప్రతినిధులతో రాయబారి కీలక ఒప్పందం కుదుర్చుకున్నారు. వైద్య విద్య, చికిత్స, ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ సేవలలో భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లడంలో కజకిస్తాన్ ఆసక్తిగా ఉందని తెలిపారు.

%హీూఖ% ప్రాజెక్ట్స్ ద్వారా %దీు=% గ్రీన్స్‌ను కూడా సందర్శించారు. అక్కడ స్థిరమైన లగ్జరీ గృహాల అభివృద్ధితో ఆయన బాగా ఆకట్టుకున్నారు. కజకిస్తాన్‌లో ఇటువంటి నమూనాలను ప్రతిబింబించడంలో ఆయన ఆసక్తిని వ్యక్తం చేశారు. దేశంలో ఇంటిగ్రేటెడ్ హౌసింగ్ ప్రాజెక్టుల అభివృద్ధి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

అనంరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా, చార్మినార్, మక్కా మసీదు, చౌమొహల్లా ప్యాలెస్‌తో సహా హైదరాబాద్‌లోని అనేక ఐకానిక్ ల్యాండ్‌మార్క్‌లను ఆయన సందర్శించారు, తెలంగాణ గొప్ప వారసత్వం, సంప్రదాయాలను ఎంతగానో ఆకట్టుకున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో ఒక ప్రత్యేక సందర్భం ఏమిటంటే, భారతదేశంలోని కజకిస్తాన్ గౌరవ రాయబారి అజామత్ యెస్కారయేవ్, హైదరాబాద్‌లోని కజకిస్తాన్ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్‌లను %+వీ=% హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ఘనంగా సత్కరించింది.

తన పర్యటనను ముగించిన ఆయన, హైదరాబాద్‌లో తనకు లభించిన ఆత్మీయ ఆతిథ్యానికి ఆయన తన కృతజ్ఞతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుదిరిన ఒప్పందాలు విజయవంతమైన ఫలితాల పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. బహుళ రంగాలలో తెలంగాణతో సహకారాన్ని పెంపొందించడంలో కజకిస్తాన్ బలమైన ఆసక్తిని పునరుద్ఘాటించారు. ఈ సంబంధాలను మరింత ఏకీకృతం చేయడానికి, విస్తరించడానికి త్వరలో హైదరాబాద్‌కు తిరిగి రావాలనుకుంటున్నట్లు ఆయన తెలిపారు.



స్వర్ణ ఆంధ్ర స్వచ్చ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20న మాచర్లకు విచ్చేయుచున్న ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా ముందస్తు ఏర్పాట్లను పరిశీలించిన పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా,ఎస్పీ, జాయింట్ కలెక్టర్ తదితర అధికారులులి

# రైతుల అవస్థపై స్పందించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ -సంకేపల్లి రఘునందన్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):**తిరుమలగిరి మండల కేంద్రంలోతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్ల యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రంలో యూరియా కొరతతో పిఏసిఎస్ కేంద్రంలో రైతులు ఎండకు లైన్లో నిలబడి రాత్రులు పగలు తేడా లేకుండా రోజులవారి పడిగాపులు కాస్తున్నారు దీన్ని చూసి చలించిన తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తిరుమలగిరి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి మరియు మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ గార్లు రైతులకు వాటర్ బాటిల్స్ మరియు అరటి పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ తిరుమలగిరి మండలంలోని రైతులకు సంబంధం లేకుండా వేరే జిల్లా వేరే నియోజకవర్గం వారికి పైరవీ తో ఒక్కొక్కరికి పదుల సంఖ్యలో యూరియా బస్తాలు ఇవ్వడం వలన వారు బ్లాక్లో అమ్ముకోవడం అసలు అవసరమైన రైతులకు యూరియా బస్తా అందకపోవడం వల్ల ఈ ఇబ్బందులు తలెత్తుతున్నాయని రైతు ప్రభుత్వమయిన గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు మద్దతుదారుడైన కేసీఆర్ నాయకత్వంలో ఎప్పుడూ చూడని రైతు అవస్థలు ఇప్పుడు చూడాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా యూరియా అందించడంలో విఫలమైన ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు కనీసం రైతులకు ఎండ నుండి రక్షించేందుకు టెంటులు గాని త్రాగునీరుగాని అందించలేకపోవడం రైతుల పట్ల వారికి చిత్తశుద్ధి లేకపోవడానికి నిదర్శనం అని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, స్థానిక శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు అలసత్వం వీడి రైతులకు వెంటనే యూరియా అందించాలని యూరియా ఇచ్చే సెంటర్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, రైతు కోఆర్డినేటర్ సంకేపల్లి నరోత్తం రెడ్డి , మాజీ గ్రంథాలయ చైర్మన్ మోడెపు సురేందర్, బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షులు ఎండి షకిల్ పాషా, జిల్లా జిల్లా యూత్ నాయకులు కందుకూరి ప్రవీణ్, మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కందుకూరి బాబు, విద్యార్థి విభాగం నాయకులు పత్తేపురం త్రిశూల్, కారు పోతుల నరేష్, మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏమోజు రవీందర్ చారి, ఏమోజు మధు చారి, మోడెపు వీరన్న, ఆకుల వీరయ్య, ఎండి కాసిం, పోతురాజు కృష్ణ, దయ యాదవ్, కందుకూరు సోమేశ్, ఎర్ర గణేష్, బుసి పాక ఉదయ్, జోషి, వడ్డే శోభన్ బాబు , ఆర్కే, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులు





**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి ( నమస్తే హైదరాబాద్ ప్రతినిధి ):**తిరుమలగిరి మండల పరిధిలోని మర్రి కుంట తండా, సిద్ధి సముద్రం గ్రామపంచాయతీ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్ , వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, మర్రి కుంట తండా లో నూతన అంగన్వాడి భవన స్థల శంకుస్థాపన నిర్మాణ పనులు అలాగే సిద్ధి సముద్రంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో అంగన్వాడీ గ్రామ పంచాయతీలకు నూతన భవనాలను మంజూరు చేయించారని అన్నారు. అలాగే తిరుమలగిరి మండలంలో నూతన గ్రామపంచాయతీ తో పాటు అంగన్వాడీ బిల్డింగులు అలాగే సిసి రోడ్లు , మంచినీళ్లు సౌకర్యం కల్పించిన ఘనత తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కి దక్కిందని వారన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న తమకు ప్రజలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్, ధరావతు రాజశేఖర్ నాయక్, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు బానోతు రందన్ నాయక్, బోడియ, ధరావతు బిక్షం నాయక్, ధరావతు వెంకన్న, రవి, గాదరి సైదులు గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సాధికారతకు పెద్దపీట





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** మహిళలకు ఉచిత నైపుణ్య శిక్షతోపాటు వారి వ్యాపారాలకు వడ్డీ లేని రుణాలు దుర్గాబాయ్ మహిళా శిశు వికాస కేంద్రం లో గల మహిళా ప్రాంగణంలో ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క.

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దుర్గాబాయ్ మహిళా శిశువికాస కేంద్రం మహిళా ప్రాంగణంలో మహిళా ట్రైనింగ్ సెంటర్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దానసరి అనసూయ సీతక్క, తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి , మహిళా సంక్షేమ శాఖ సెక్రటరీ సీతారామచంద్రన్ , ఉమెన్ కార్పొరేషన్ ఎండి చంద్రకాంత్ రెడ్డి, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లతో కలిసి పాల్గొని ప్రారంభించిన ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా గాంధీ మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉన్న ఐటి కంపెనీల సిఎస్ఆర్ నిధులను మహిళా శిక్షణ కార్యక్రమాలకు వినియోగించేలా చర్యలు తీసుకుంటాం. అలాగే, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాంలు కుట్టే అవకాశాన్ని దుర్గాబాయ్ మహిళ శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణానికి అప్పగిస్తాం అని గాంధీ తెలియచేసారు.

లైట్ హౌస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ ట్రైనింగ్ సెంటర్‌లో గృహిణుల కోసం కంప్యూటర్ కోర్సులు, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, కుట్టుమిషన్, ఉపాధి కల్పన తరగతులు వంటి పలు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని ఈ చక్కటి సదవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని, మహిళల ఆత్మ విశ్వాస%శీ% పెంపోందించేలా మోటారు డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం మొదలుపెట్టడం ఒక శుభపరిణామం అని, మహిళ సాధికారికతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మహిళలు ఆర్థిక స్వాలంబన పొందలని, ఆర్థిక ,సామాజికంగా ముందుండలని, తమ స్వంత కాళ్ల పై నిలబడి పది మందికి ఉపయోగపడేల మహిళలు అన్ని రంగాలలో ముందుండలని గాంధీ ఆకాంక్షించారు.

ఎం ఓ డబ్లు ఓ సంస్థ ఆధ్వర్యంలో టు వీలర్, త్రీ వీలర్ డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకి సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ,ప్రతి మహిళ మహారాణి కావాలంటే ఆర్థిక స్వావలంబన అవసరం. చేతిలో డబ్బు ఉన్నప్పుడే మహిళలకు స్వేచ్ఛ, గౌరవం లభిస్తుంది. కుటుంబాభివృద్ధి, పిల్లలకు మంచి విద్య అందించాలంటే మహిళలు ఆర్థికంగా బలపడాలి. అన్నారు. కూకట్పల్లి మహిళా ప్రాంగణంలో ఉచిత శిక్షణతో పాటు రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని, మహిళలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళల గ్రీన్ ఆటోలను జెండా ఊపి ప్రారంభించిన ఆమె, టు వీలర్, త్రీ వీలర్ ట్రైనింగ్ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణ పూర్తయ్యాక వడ్డీ లేని రుణాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు.

మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఆర్టీసీ సేవల నిర్వహణ వంటి అవకాశాలను కల్పిస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఉచిత శిక్షణ సౌకర్యాలు అందిస్తున్నందుకు ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# పసునూరు తెలంగాణ మోడల్ కాలేజీలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు




నాగారం నమస్తే హైదరాబాద్:(సెప్టెంబర్ 19)నాగారం మండల పరిధిలోని పసునూరులో మోడల్ కాలేజీలో శుక్రవారం ప్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ సంవత్సర విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నాగారం మండల ఎంఈఓ వాసం ప్రభాకర్ మరియు నాగారం మండల ఎస్సై అవిలయ్యలు హాజరైనారు. ఎంఈఓ వాసం ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అదేవిధంగా నాగారం మండల ఎస్సై అవిలయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదివి తల్లిదండ్రులకు మరియు కాలేజీకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా మోడల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థులు గత విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ రిజల్ట్స్ బాగా వచ్చాయని స్టేట్ ర్యాంకు రావడం ఆనందదాయకమన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా గత సంవత్సరం రిజల్ట్స్ కంటే ఇంకా బాగా చదివి మంచి రిజల్ట్స్ తీసుకురావాలని కోరారు, ఇంటర్మీడియట్ విద్య అనేది జీవితంలో చాలా ముఖ్యమైనది మీరు ఏ కెరీర్ చూసుకోవాలో ఏ ఫీల్డ్ లో రాణించాలో ఈ రెండు సంవత్సరాల మీదనే ఆధారపడి ఉంటుందని తెలిపారు. కలలు కనండి హార్డ్ వర్క్ చేయండి గెలవండి ద ఫ్యూచర్ ఈజ్ యువర్ యు అని అన్నారు. ఫ్రెషర్స్ డే లో విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బాలరాజు అధ్యాపకులు రవి సోమసుందర్ లింగరాజు కృష్ణ నాగరాజు వీరన్న అశోక్ నరేష్ లింగయ్య మహేష్ సాధన రాధా సుమారాణి విజయలక్ష్మి తిరుమల, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇబ్బందులు లేకుండా బతుకమ్మ ఏర్పాట్లు ఉండాలి


## జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు






నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి): భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలోనే పూలతో బతుకమ్మను చేసి గౌరమ్మను పూజించే సంప్రదాయం వందల సంవత్సరాలుగా కొనసాగుతోందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఉదయం రంగధాముని చెరువు (ఐ.డి.ఎల్.) బతుకమ్మ పనులు పరిశీలించి బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, సంబంధిత అధికారులతో కలిసి బతకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూకట్ పల్లిలో అమావాస్య ముందు రోజు నుంచే బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. గతంలో బతుకమ్మలను మురికి నీటిలో వేసేవారని బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రత్యేకంగా మంచినీటితో కోనేరులు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో బతుకమ్మ పండుగకు మహిళకు చీరలు పంపిణీ చేసేవాళ్లం, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నుంచి చీరలు ఇవ్వడం మానేశారు అని విమర్శించారు. తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మను అందరూ కలిసి ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఐడిఎల్ చెరువు, బొయిని చెరువు ప్రాంతాల్లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పండుగ రోజున విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. కోనేరుల్లో మంచి నీటిని నింపాలని, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు , వెంకటేష్, ప్రభాకర్ గౌడ్, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మనిషి జీవన శైలి ఎలా ఉండేదో కవిత్వంతో తేల్చి చెప్పిన రైటర్ సుధాకర్



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన రైటర్ సుధాకర్ చిన్నతనంలోనే ఎన్నో కవితలు రాసి మంచి పేరు తెచ్చుకున్నాడు. శుక్రవారం అది గమనించిన నమస్తే హైదరాబాద్ పత్రిక వెలుగు తీసింది ఎన్నో కవిత్యాలు రాసి ఆ కవిత్వానికి అర్థం ఏమిటో తేల్చి చెప్పిన రైటర్ సుధాకర్. ఆ కవిత్వాలు చరవాణి లేనప్పుడు చరవాణి ఉన్నప్పుడు మనిషి జీవనశైలీ ఎలా ఉండేదో కవిత్వంతో వివరించిన రైటర్ సుధాకర్.

హెూళీ పండుగొస్తే చిన్నా పెద్దా అంతా కలిసి మోదుగుపూల రంగులు సళు ళ్ళకుంటిమి.
కానీ నువ్వొచ్చిన కాంచీ మోదుగుపూల రంగులు బరువాయే.ఒళ్ళంతా రంగులు పూసుకొని కోడిగుడ్లు కొట్టుడాయే.
సత్తవ్వకు పచ్చవాతమొత్తే డాట్టర్ సూసి పట్నం పొమ్మంటే పోయేసరికి పాణం పోయింది.
కానీ నువ్వొచ్చిన కాంచీ కుయ్ కుయ్ మంటూ అంబులొన్స్ ఇంటికొచ్చే..తోలుకెల్లి దవాఖాన్లో ఏత్తే కండ్లు తెరిసి సూత్తుండే.
ఇస్కూళ్లకు సెలవులొత్తే పొద్దుగాలనుంచి సీకటిపడేదాక పిలగాండ్లు ఆటలాడుకుంటిరి.
కానీ నువ్వొచ్చిన కాంచీ మంచం దిగి రాకపాయే..తలకాయెత్తి సూసుడే లేదాయే.
రంగమ్మత్త సచ్చిందని పొద్దుగాళ్ళ పోయి సీకటి పడేదాంక ఊర్లన్నీ తిరిగి సెప్తిమి.
కానీ నువ్వొచ్చిన కాంచీ కుర్సీల కూర్సోనే టక్కటక్క సెప్పుడాయే..వచ్చినోళ్ళంతా ఎడ్సుడాయే.
దసరా పండగొస్తే కొత్త బట్టలేసుకుని పాలపిట్టను సూస్తందుకు పోరగాళ్ళతో ఎల్తిమి.
కానీ నువ్వొచ్చిన కాంచీ పాలపిట్టను సూసుడేలేదాయే.. సూస్తందుకు వెళ్ళేదిలేదాయే.
సుట్టాలొస్తున్నారని పిండివంటలు వండిపెట్టి సకల మర్యాదలు సేసి పంపితిమి.
కానీ నువ్వొచ్చిన కాంచీ వచ్చినోళ్ళను పలకరించుడు లేదాయే..మాటముచ్చట సరిగా మాట్లాడుడులేదాయే.
పైసలకోసం సంద్రిగాడు సెప్పులరిగేలా వాళ్ళనువీళ్ళను అడిగొచ్చేమరి.
కానీ నువ్వొచ్చిన కాంచీ తిరిగేది లేదాయే టింగ్ టింగ్ మని పైసలు పంపుడాయే.
మంగక్క పెండ్లి దగ్గరికొచ్చిందని సలువపందిర్లు ఏసి రంగురంగుల కాగితాలు అతికిత్తిమి.
కానీ నువ్వొచ్చిన కాంచీ తీరొక్క పందిర్లు సూసుడాయే..నచ్చిన పందిరి సూసి ఏపించుడాయే.
ఊళ్ళో సర్కసేత్తే ముసలిముతక అంతా కలిసి అయిపోయేదకా అన్నే కూసుంటిమి.
కానీ నువ్వొచ్చిన కాంచీ సర్కస్ కు ఎళ్ళి సూసుడే లేదాయే..సర్కస్ ఏసినోన్ని కానుడే లేదాయే.
కానీ ఒక్కటి మాత్రం నిజం
ఈ ప్రపంచంలో చిత్రవిచిత్రాల్ని మన రెండు కళ్లతో దగ్గరగా చూస్తున్నామంటే అది ఒక్క చరవాణి వల్లే

# బి ఆర్ ఎస్ ధర్మసాగర్ మండల యూత్ ఉపాధ్యక్షులు బోళ్ల భరత్ జన్మదిన వేడుకలు





**ధర్మ సాగర్ ,సెప్టెంబర్ 19 (నమస్తే హైదరాబాద్ ):**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూర్ గ్రామంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుడి వెనుక దేవేందర్ ఆధ్వర్యంలో దేవునూర్ గ్రామంలో ధర్మసాగర్ మండల మాజీ ఉపాధ్యక్షులు బోళ్ల భరత్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు కలిసి మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేసిన బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు గుడి వెనుక దేవేందర్ అంబటి విష్ణువర్ధన్ రాజు దేవనూరు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సురుగురి విజయ్ నాగరాజు సందీప్ శశి మహేందర్ రామకృష్ణ వంశీ రాజేష్ తదితరులు యువకులు ఈ కార్యక్రమం పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

# బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూం లో ఐఫోన్ 17 నూతన మోడల్ ను లాంచ్ చేసిన ఎమ్మెల్యే నాగరాజు....




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ మాదాపూర్ లోని బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూం లో ఐఫోన్ 17 నూతన మోడల్ ను స్వయంగా నేడు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. శుక్రవారం లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రతి ఒక్కరి జీవితాన్ని సులభతరం చేస్తుందని, యువత సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేశంలో డిజిటల్ విప్లవానికి ఐఫోన్ వంటి ఆధునిక ఫోన్లు ఒక ప్రతీకగా నిలుస్తున్నాయని అభిప్రాయపడ్డారు.. ఈ కార్యక్రమంలో బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూం మేనేజర్ వలీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.....

# మల్లికార్జున స్వామి నీ దర్శించుకున్న కాంగ్రెస్ హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి



**నమస్తే హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి మరియు ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి అయినవోలు మల్లికార్జున స్వామి దర్శనం చేసుకున్నారు ఈ సందర్భంగా రెండవసారి ఆలయ చైర్మన్ గా నియమించబడిన ప్రభాకర్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మాచర్ల నియోజకవర్గంలో శనివారము ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు సంబంధిచిన షెడ్యూల్ వివరాలు



**(నమస్తే హైదరాబాద్** ఉదయం: 10.30 నిమిషాలకు సీఎం మాచర్ల సాగర్ రోడ్డులోని సెంట్ ఆన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ వద్దకు చేరుకుంటారు..
ఉదయం: 10.30 నుంచి 10.45 నిమిషాల వరకు హెలిప్యాడ్ వద్ద ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు సీఎం గారికి ఘనంగా స్వాగతం పలుకుతారు..
ఉదయం: 10.45 నుంచి 11.05 నిమిషాల వరకు 23వ వార్డు, యాదవ బజారులో నిర్వహించే స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారు.
ఉదయం: 11.10 నుంచి 11.28 నిమిషాల వరకు ఆర్టీసీ గ్యారెజ్ వద్ద సఫాయి కార్మికులు, మెడికల్ సిబ్బందితో కలిసి మాటామంతి కార్యక్రమంలో పాల్గొని, స్వచ్ఛత రథమును జెండా ఊపి ప్రారంభిస్తారు.
ఉదయం: 11.30 నుంచి 1.30 నిమిషాల వరకు ప్రజావేదిక వద్ద ఉన్న స్టాల్స్ ను సందర్శించి, వేదికపై నుంచి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు ..
మధ్యాహ్నం 1.30 నిమిషాల నుంచి 2 గంటల వరకు భోజన విరామం.
మధ్యాహ్నం 2.05 నిమిషాల నుంచి 3.35 నిమిషాల వరకు ఆటో నగర్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన కేడర్ మీటింగ్ లో పాల్గొంటారు.
మధ్యాహ్నం 3.40 నిమిషాల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 23వ వార్డు యాదవ బజారులో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు.
సాయంత్రం 4.10 మాచర్ల నుంచి ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయానికి బయలుదేరుతారు. శాసన సభ్యుల వారి కార్యాలయం,మాచర్ల నియోజకవర్గం

# ఎమ్మెల్యే గారు నెత్తిమీద పాలు పోశాడు రైతు గురునాథం



**నమస్తే హైదరాబాద్ :** అచ్చంపేట మండలం తాడువాయి గ్రామానికి చెందిన పల్లెపాటి గురునాథం
వ్యవసాయ పనుల్లో కష్టపడుతూ జీవించే సాధారణ రైతు.
ఒక రోజు పొలం పనుల కోసం వెళ్తుండగా జరిగిన ప్రమాదంలో విధి చిన్నచూపు చూడటంతో ఆయన కుడి కాలు విరిగిపోయింది.
ఆ క్షణం నుంచి ఆ కుటుంబం అంతా కష్టాలు అనుభవిస్తూ తిండి కూడా నోచుకోక అంతా బాధలో మునిగిపోయింది.
“ఇక మాకేం జరుగుతుందో?” అని ఆ కుటుంబం కన్నీళ్లు పెట్టుకుంది.
అలాంటి సమయంలో, వారి బాధ తెలుసుకున్న పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ కు విషయం తెలియడంతో వెంటనే స్పందించి స్వయంగా ఆ కుటుంబం ఇంటికి వేళ్లి పరామర్శించారు.
“ఏం ఆందోళన పడొద్దు%ూ% నేనున్నాను” అని ధైర్యం చెప్పారు ఆ మాట, గురునాథం కుటుంబానికి కొండంత ఆత్మస్థైర్యం ఇచ్చింది.
మాట తప్పని పెదకూరపాడు నియోజకవర్గ యువ ఎమ్మెల్యేగా సీఎం సహాయ నిధి ద్వారా ?5 లక్షల చెక్కు అందించి కుటుంబానికి తోడుగా నిలిచారు.
ఒక రైతు బాధలో ఉంటే ఇంతగా తోడు నిలిచినందుకు గురునాథం కుటుంబం కన్నీళ్లతోనే ధన్యవాదాలు చెప్పింది.
“ఇంత మనసున్న నాయకుడు మా పక్కన ఉన్నాడని దేవుడికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు జీవితాంతం భాష్యం ప్రవీణ్ గారి ఋణం మర్చిపోలేం” అని వారు కంటతడి పెట్టుకున్నారు.

# మెడికల్ కాలేజీలపై జగన్ మోసం చేసిన చోట చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారు



**నమస్తే హైదరాబాద్ :** మెడికల్ కాలేజీలపై జగన్ చేతగానితనం అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబు కూటమిపై బురదజల్లే ఆరోపణలు వైసిపి ప్రభుత్వ వైఫల్యమేనని నిరూపిస్తే చంద్రబాబు విజనరీ ఒప్పుకుని జగన్ వైసిపి నేతలు టిడిపి కండువా కప్పుకుంటారా టిడిపి నేత కొర్రపాటి సవాల్ టిడిపి రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ శుక్రవారం గుంటూరులోని వసంతరాయపురంలో నక్కా ఆనందబాబు క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ
17 మెడికల్ కాలేజీలు అంటూ జగన్ కనీసం 5 మెడికల్ కాలేజీలు కూడా సగం కూడా పూర్తి చేయలేదని జాతీయ మెడికల్ కమీషన్ తో కండీషనల్ అప్రూవల్ తో 2 ఏళ్లలో అభివృద్ధి చేస్తామని తెలిపిన జగన్ ప్రభుత్వం కేవలం 22 శాతానికి మించి నిధులు ఖర్చు చేయలేదని భోధినా సిబ్బంది భర్తీ చేశాకే కళాశాల ప్రారంభించాలనే నిబంధనలను ఉల్లంఘించి 50 శాతానికి పైగా ఖాళీలు భర్తీ చేయకుండా ల్యాబ్స్ హాస్టళ్ళు అనుబంధ ఆసుపత్రులు వంటి మెడికల్ కాలేజీల నిర్వహణా కనీస మౌళిక సదుపాయాలు కల్పించకుండా అడ్మిషన్లు చేపట్టి వైద్య విద్యార్థుల నాణ్యమైన విద్యను దూరం చేశారని దీని వలన నైపుణ్య లేమితో ప్రజల ఆరోగ్యానికి పెను ప్రమాదం ఉందని మెడికల్ కమీషన్ విచారణలో తేలగా ఎక్కడ జగన్ ప్రభుత్వ డొల్లతనం చేతగానితనం బయటపడుతుందేమోనని అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబు కూటమిపై ప్రైవేటుపరం చేస్తున్నారని ప్రజల్లో తప్పుడు ప్రచారాలు చేసి ధర్నాల పేరుతో రాష్ట్ర ప్రజలను దారుణంగా వైసిపి నేతలు మోసం చేస్తున్నారని.చంద్రబాబు నాయుడు గారు అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు మేలు చేసేందుకు నాణ్యమైన వైద్య విద్యను అందించాలని మరియు మంజూరైన 17 మెడికల్ కాలేజీలు నిలుపుదల కాకుండా జాతీయ మెడికల్ కమీషన్ నిబంధనలకు అనుగుణంగా అంతర్జాతీయ స్థాయిలో మౌళిక సదుపాయాలు కల్పించాలని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు పాలసీ తీసుకువస్తే దానిని అడ్డుకొనేందుకు వైసిపి నేతలు రాష్ట్రంలో చేస్తున్న దుష్ప్రచారాలకు యావత్ ప్రజానీకం సిగ్గుతో తలదించుకునేలా వ్యవహరిస్తున్నారని రాష్ట్రంలో వైద్య విద్యార్థులకు వైద్య రంగానికి ప్రజల ఆరోగ్యానికి ద్రోహం చేయాలని చూస్తున్నారని కొర్రపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు.మెడికల్ కాలేజీలపై పోరాటం పేరుతో కుట్రలు చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి గానీ వైసిపి నేతలు గానీ మెడికల్ కాలేజీల డొల్లతనం పూర్తిగా జగన్ వైసిపి ప్రభుత్వ వైఫల్యమేనని నిరూపిస్తే చంద్రబాబు విజనరీ ఒప్పుకుని టిడిపి కండువా కప్పుకుంటారా అని సవాల్ చేశారు.

# 10వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష





**ఘట్కేసర్ సెప్టెంబర్ 19 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ఎదుట రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో 10వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష.
ఈ రిలే నిరాహార దీక్షలో మెరుగు తనీష్ గౌడ్, పొలగోని మహేష్ గౌడ్ , మొరగొని గణేష్ ముదిరాజ్, గంధం వల్ల వెంకటేష్ పాల్గొన్నారు.
మధ్యాహ్నం రైతులందరూ కలిసి అంబేద్కర్ విగ్రహం నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు బిక్షాటన చేశారు.
ఈ సభకు సంఘీభావంగా రేసు లక్ష్మారెడ్డి , కొమ్మిడి మహిపాల్ రెడ్డి, పన్నాల కొండల్ రెడ్డి, బండారి శ్రీనివాస్, డి బిక్షపతి, బొక్క కృష్ణ రెడ్డి, సంజీవ రెడ్డి, ఏనుగు సుదర్శన్ రెడ్డి, సురేష్ నాయక్, మేకల నర్సింగ్ రావు, బొక్క రవీందర్ రెడ్డి, బొక్క సురేందర్ రెడ్డి, జి . సంజీవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

## విద్యార్థినిలతో కలిసి బతుకమ్మ ఆడిన వరంగల్ ఎంపీ





**హనుమకొండ ,సెప్టెంబర్ 19 (నమస్తే హైదరాబాద్ ):** కాకతీయ యూనివర్సిటీ బాలికల ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు శుక్రవారం ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య విద్యార్థినిలతో కలిసి బతుకమ్మ ఆడారు.
ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. పువ్వులను పూజించే తెలంగాణ ఆత్మగౌరవ పండుగ బతుకమ్మ అని అన్నారు. ప్రపంచంలోనే ఆడ బిడ్డలు పువ్వులను పూజించే సంస్కృతి మన రాష్ట్రంలోనే ఉందన్నారు. రాణి రుద్రమదేవి, సమ్మక్క-సారక్క, చాకలి ఐలమ్మల ధైర్యసాహసాలు ఓరుగల్లు ప్రతీకలుగా నిలిచాయని గుర్తుచేశారు. విద్యార్థినులు అనుకున్నది సాధించాలంటే క్రమశిక్షణ, కష్టపడి చదవడం అవసరమని ఎంపీ ప్రోత్సహించారు. సోషల్ మీడియా వినియోగం, ఏఐ టెక్నాలజీల పట్ల బాలికలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యార్థినుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నల్లబెల్లి గ్రామంలో ఓటర్ల జాబితాను పరిశీలించిన యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు







**(నమస్తే హైదరాబాద్ ):** ఈరోజు వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో రాహుల్ గాంధీ జీ ఓటు చోరీకి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటానికి మద్దతు,(ఐ.వై.సి) జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ జీ, రాష్ట్ర ఇంచార్జ్ ఖలీద్ జీ, టీ.పీ.వై.సీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి గారు %ః% వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కేఆర్ దిలీప్ రాజ్ గారి సూచనల మేరకు, నల్లబెల్లి గ్రామంలో ఓటర్ జాబితా ను 233 బూత్ లో ఇంటి ఇంటికి వెళ్లి ఓటర్ జాబితాను పరిశీలన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ వరంగల్ జిల్లా నాయకులు బిర్రు రాజు గారు మరియు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆరెల్లి నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు బిర్రు కుమారస్వామి, బిర్రు మధు తదితరులు పాల్గొన్నారు

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వలేటివారి పాలెం మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక



**నమస్తే హైదరాబాద్ :** వలేటివారిపాలెం మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఆటలు పోటీలు క్రీడా మండల విద్యాశాఖ అధికారులు పి మాల్యాద్రి రెడ్డి ఎంఈఓ 1 ఎం మల్లికార్జున ఎంఈఓ 2 ఎస్వీ ఎన్ పీ కమల్ కుమార్ ప్రధానోపాధ్యాయులు. శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని వలేటివారిపాలెం మండల స్థాయి క్రీడాకారులు వివిధ క్రీడాంశాలలో వాలీబాల్, కబాడీ, ఖో ఖో, షటిల్ బ్యాడ్మింటన్, చెస్ క్రీడాంశాలలో 14 సంవత్సరాల వయసు గల బాలబాలికలు, 17 సంవత్సరాల వయసు గల బాలబాలికలు పాల్గొన్నారు.మండలంలోని వలేటివారిపాలెం ఉన్నత పాఠశాల, నలదలపూరు ఉన్నత పాఠశాల, పోకూరు ఉన్నత పాఠశాల, చుండి మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాల నుండి సుమారు 200 మంది క్రీడాకారులు ఉత్సాహంతో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమల్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పి మాల్యాద్రి ఎం మల్లికార్జున , వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు వంకాయలపాటి జయానందరావు, సాలె వెంకటేశ్వర్లు, మందల మల్లికార్జున, రావినూతల సునీత, పాఠశాల ఉపాధ్యాయులు వి పేరయ్య, ఎం కోటేశ్వరరావు, వైసీ బ్రహ్మయ్య, ఐ శ్రీనివాసరావు, జి శ్రీనివాసరావు, మహిళా ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.ఈ క్రీడాపోటీలు మండల ఎస్.జి. ఎఫ్ కోఆర్డినేటర్ కత్తి ఐజక్ ఆధ్వర్యంలో జరిగాయి.

# బిజెపి నాయకుల్లారా దేశ ప్రజల ఓట్లను దొంగిలించడం ఆపండి.

**చేతనైతే దేశ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వండి.**
**బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ఓటు చోరీ విధానాలు గురించి ప్రజలను చైతన్యం చేస్తూ**
**ఇంటింటికి వెళ్లి ఓటర్ జాబితాన్ని పరిశీలించిన యూత్ కార్యదర్శి అశ్విన్ రాథోడ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్.**







**నమస్తే హైదరాబాద్ :** కాంగ్రెస్ సీనియర్ నాయకులు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జీ ఓటు చోరీ కి వ్యతిరేకంగా చేస్తున్న దేశవ్యాప్త పోరాటానికి మద్దతుగా, జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ జీ మరియు తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ల ఆదేశాల మేరకు నేడు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 59 వ డివిజన్ పరిధిలోని ఎక్సైజ్ కాలనీలో 190వ బూత్ ఓటర్ జాబితాను తీసుకొని ఇంటి ఇంటికి వెళ్లి పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఓటర్లకు దేశంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ఓటు చోరీ విధానాలు గురించి వివరించిన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి అశ్విన్ రాథోడ్, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ లు మరియు 59 వ డివిజన్ ఇంచార్జ్ మరియు టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్ జిల్లా చైర్మన్ కేతిడి దీపక్ రెడ్డి లు పాల్గొని ఓటర్లను చైతన్యపరిచారు.... ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**నమస్తే హైదరాబాద్ :** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానమునకు ధర్మకర్తల మండలి సమావేశము చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు అధ్యక్షతన దసరా ఉత్సవ వేడుకల కార్యక్రమం ఏర్పాట్లుపై తీసుకోవలసిన చర్యలు గురించి కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ధర్మకర్తల మండలి సభ్యులు తూము రాజ్యలక్ష్మీ, గుడ్లవల్లేటి వాణి, ముంగం ఆంజనేయులు, కళ్ళేపల్లి సుగుణ శేఖర్,మన్నెం వీర నాగేంద్రరావు, వడ్లమూడి రవీంద్ర బాబు, పెద్దిబోయిన శ్యామలా దేవి, నూతలపాటి లక్ష్మీ పావని మరియు ఎక్స్- అఫీషియో మెంబర్ రుద్రపాక శరశ్చ%హ%ద్ర శివ సంతోష్ శర్మ లు హాజరైనారు. సదరు సమావేశం నందు ది.22.09.2025 నుండి దసరా మహోత్సవములు ప్రారంభం కావున దేవస్థానంలో జరపవలసిన ఏర్పాట్లు గురించి, ప్రభుత్వ అధికారులు మరియు రాజకీయ ప్రముఖలను ఆహ్వానించుట గురించి మరియు భక్తులకు ఎటువంటి అసౌకర్యములు కలుగకుండా పారిశుధ్యం, అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేయుట గురించి చర్చించారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచురించవలసినదిగా కోరుచున్నాము.

# ప్రత్తిపాటి'నీ కలిసిన విద్యుత్ ఉద్యోగులుసిఎస్ హామీ అమలు చేయాలి

## ప్రభుత్వాన్ని మెప్పించి సాదిద్దాం



**నమస్తే హైదరాబాద్ :** ప్రస్తుతం పనిచేస్తున్న ఒప్పంద విద్యుత్ కార్మికులను పర్మినెంట్ చేసేలా , థర్డ్ పార్టీ నియామక విధానం రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ తనను కలిసిన ఒప్పంద విద్యుత్ ఉద్యోగులకు హామీ ఇచ్చారని రాష్ట్ర అధ్యక్షులు ఉప్పిట్ బాలరాజు శుక్రవారం తెలిపారు. ఈ మేరకు త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం అందించ నున్నట్లు తెలిపారు. ఇటీవల విజయవాడ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె .విజయానంద ఇచ్చిన హామీలు అమలు పరిచేలా చూడాలని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి నీ ఒప్పంద విద్యుత్ ఉద్యోగులు కోరారని తెలిపారు. ప్రభుత్వాన్నీ మెప్పించి సమస్యలు పరిష్కారం కోసం శాంతి యుతంగా కృషి చేయాలని,అలాగే సమాచార హక్కు చట్టం ద్వారా సమస్యలు పరిష్కారానికి మార్గాలు ఉన్నాయని ప్రత్తిపాటి వివరించినట్లు తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ ఉద్యోగుల యూనియన్ లతో కలసి పనిచేస్తామని చెప్పారు. ఉద్యోగులు ఎవరైనా ప్రజలకు సహ చట్టం పై అవగాహన కల్పిస్తున్న ఫోరమ్ ఫర్ ఆర్టీఐ లో చేరి స్వచ్ఛందంగా పని చేయ వచ్చని,ప్రభుత్వం చేయవలసిన పనిని ఒక సంస్థ గా ముందుకు వచ్చి పని చేస్తున్నట్లు తెలిపారు.పేద ప్రజలకు అవగాహన కల్పించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలుసుకొని తమ సంస్థ ద్వారా జరిగే కార్యక్రమాలలో పాల్గొనాలని బాలరాజు కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్టీఐ రాష్ట్ర ఎంప్లాయిస్ అధ్యక్షులు ఎం.సుధాకర్, తిరుపతి జిల్లా అధ్యక్షులు గుణ శేఖర్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రైవేటికరణి ని వ్యతిరేకంగా వైస్సార్సీపీ పోరు బాట....!




**నమస్తే హైదరాబాద్**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి గౌరవ శ్రీ వై.యస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, సెప్టెంబర్ 19 తేదీ (శుక్రవారం)అనగా ఈ రోజు ఉదయం 11 గంటలకు బాపట్ల జిల్లా విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణను నిరసిస్తూ చలో మెడికల్ కాలేజ్ అనే కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేరుగ నాగార్జున గారు మరియు చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు గారు మరియు అద్దంకి,పర్చూరు, బాపట్ల మరియు రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మన బాపట్ల జిల్లాలోని (జగన్ అన్న హయాంలో నిర్మించిన) మెడికల్ కాలేజ్ దగ్గరకు శాంతియుతంగా పెద్ద ఎత్తున వెళ్ళి, వాస్తవ పరిస్థితులను మీడియా మిత్రుల ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గం లో ఉన్న వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు మరియు యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు....

# పొగాకు నారుమడులను సాగు చేసే రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి... ఏ ఎస్ ఎం కిరణ్

**నమస్తే హైదరాబాద్** పొగాకు బోర్డు కందుకూరు 1 పరిధిలోని పొన్నలూరు గ్రామంలో ప్రస్తుతం పొగాకు నర్సరీ చేపట్టబోయే నర్సరీ యాజమాన్యులకు

ఎఫ్ సి వి పొగాకు నారుమళ్ళ పెంపకం %-% నియంత్రణ పొగాకు రైతులకు పొగాకు నారు సాగు చేసే రైతులు, బోర్డు వద్దకు వచ్చి తమ పేరును రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని 26వ పొగాకు బోర్డు వేలంకేంద్రం నిర్వహణాధికారి ఎం. కిరణ్ రిజిస్ట్రేషన్ చేయనివారు పై బోర్డు సిబ్బంది చట్టపరంగా చర్యలను తీసు కొంటామని తెలిపారు.పొగాకు బోర్డు ఎఫ్ సి వి పొగాకుకు దేశీయంగా విదేశాలలో గల గిరాకీని మార్కెట్ లో ప్రస్తుతం ఉన్న నిల్వలను దృష్టిలో పెట్టుకుని, ఆంధ్రప్రదేశ్ లో 2025-26 పంట కాలమునకు 142 మిలియన్ కేజీల ఉత్పత్తికి అనుమతించామని చెప్పారు. గత సంవత్సరంలో అధిక పరిమాణంలో పండించిన పంట వలన రైతులు వేలం కేంద్రాలలో పొగాకు అమ్ముకొనుటకు ఎదురుకొనుచున్నఇబ్బందులను దృష్టిలొ ఉంచుకొని, ఈ సంవత్సరం రైతులు పొగాకు బోర్డు నిర్ణయించిన పంట పరిమితిలోనే పొగాకు పండించవలసిన ఆవశ్యకత ఉందని తెలియజేశారు., పొగాకు పంట నియంత్రణలో భాగంగా నర్సరీ దశ నుండి అన్ని నియమ నిబంధనలు అమలుపరచడానికి పొగాకు బోర్డు అవసరమైన అన్ని చర్యలను చేపడుతున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో వేలం నిర్వహణ అధికారి ఏం.కిరణ్ , ఐ టి సి బయ్యర్ చంద్రారెడ్డి , జిపిఐబయ్యర్ రబ్బానీ , ఫీల్డ్ అసిస్టెంట్స్ సూర్య ప్రకాష్, ప్రత్యూష కమర్షియల్ పొగాకు నర్సరీలను



సాగు చేసే రైతులకు పలు సూచనలను చేశారు.

# వెలుగొండ ప్రాజెక్టు ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజా బాబు, టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు



**నమస్తే హైదరాబాద్ :** దోర్నాల మండలం కొత్తూరు వద్ద గల వెలుగొండ ప్రాజెక్టు టన్నెల్ పనులను జిల్లా కలెక్టర్ రాజా బాబు టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తో కలిసి శుక్రవారం పరిశీలించారు. టన్నెల్ లోకి వెళ్లి పరిశీలించి ప్రాజెక్టు పనితీరుపై అధికారులతో మాట్లాడారు. అనంతరం వెలుగొండ గెస్ట్ హౌస్ లో అధికారులతో రివ్యూ కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్టు త్వరగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ కలెక్టర్, సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, జిల్లా అధికారులు, టీడీపీ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

# ప్రంపంచప్రసిద్ధి కలిగిన లేపాక్షి శిల్పకళాకృతులుకి లో శాశ్విత గుర్తింపు పొందేటట్లు ప్రభుత్వం కృషి చేయాలి -శివసేనపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహ రావు



గుంటూరు: శివసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహారావు మాట్లాడుతూ..లేపాక్షి దుర్గా వీరభద్రస్వామి ఆలయంలో శిల్పకళలు అద్భుతంగా ఉన్నాయన్నారు.గురువారం ఆయన స్థానిక పార్టీ నాయకులుతో ఆలయాన్ని సందర్శించానని,ఆలయ చరిత్రను స్థానిక పార్టీ నాయకులు వివరించారని, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, అర్ధాంతరంగా ఆగిన కళ్యాణమండపం, వేలాడే స్థంభాన్ని సందర్శించానినన్నారు లేపాక్షి శిల్పకళాకృతులు వాటి సౌంద్యర్యమును అడుగడుగున తిరిగి పరిశీలించామని శిల్పాలకు ప్రత్యేక సంరక్షణ లేకపోవడము వలన కొన్ని స్థంబాలు శిధిలావస్తకి చేరుకొని మన వారసత్వ నిర్మాణానికి నష్టం జరిగే ప్రమాదం ఉందని కావున రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కేంద్ర పురావస్తు మరియు రాష్ట్ర దేవాదాయ శాఖ నిధులు తో లేపాక్షి శిల్పకళలను అభివృద్ధి పరచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహ రావు డిమాండ్ చేసారు. శిల్పాలను భక్తులు తాకడం వలన వాటి ఆకృతుల్లో మార్పులు వస్తునున్నాయని అందువలన ప్రభుత్వం శిలలకు అద్దాలని మరియు సంరక్షకులని ఆలయ ప్రాకారంలో నియమించి మన ప్రాచీన కళలను వారసత్వ సంపదను ప్రంపంచప్రసిద్ధి చెందిన %ఖచీజుూజూ% లో లేపాక్షి శిల్పకళాకృతులకి శాశ్విత గుర్తింపు పొందేటట్లు ప్రభుత్వం కృషిచేసి ,మన వారసత్వ శిలలసౌంద్యర్యాన్ని భవిష్యత్ తరాలకు అందిచాలని కోరారు .ప్రతిసారి ప్రభుత్వాలు లేపాక్షి అభివృద్ధి విషయంలో అశ్రద్ధ చూపుతున్నాయని కేంద్ర రాష్ట్రల్లో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండి ఎందుకు పట్టించుకోవట్లా లేదని ప్రభుత్వన్ని ప్రశ్నించారు సంబంధిత కేంద్ర రాష్ట్ర అధికారులకు మరియు స్థానిక శాసన సభ్యులు బాలకృష్ణ గారికి పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ గారికి లేపాక్షిణాభివృద్ధి గురించి పార్టీ తరుపున లేఖలు రాస్తున్నట్లు అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని కలుస్తానని తెలియజేసారు అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అయన వెంట రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర సెక్రటరీ లక్ష్మిపతి జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

# సినిమా



## తెలంగాణలోనూ పవన్ కల్యాణ్ 'ఓజీ' బెనిఫిట్ షోస్.. అధికారిక ఉత్తర్వులు.. టికెట్ల రేట్లు ఎలా ఉన్నాయంటే?

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తోన్న చిత్రం ఓజీ. చాలా రోజుల నుంచి షూటింగ్ జరుపుకొంటోన్న ఈ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ఎట్టకేలకు రిలీజ్ కు సిద్ధమైంది. దసరా కానుకగా సెప్టెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా ఓజీ థియేటర్లలో విడుదల కానుంది. కాగా 'ఓజీ' నిర్మాతల విజ్ఞప్తి మేరకు టికెట్ ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం ఇప్పటికే అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. అలాగే ప్రీమియర్స్ షోస్ కు కూడా పర్మిషన్ ఇచ్చింది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం కూడా ఓజీ ప్రీమియర్స్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు శుక్రవారం (సెప్టెంబర్ 25) సాయంత్రం అధికారిక ఉత్తర్వులు విడుదలయ్యాయి. సెప్టెంబర్ 25న సినిమా రిలీజ్ కానుండగా 24న రాత్రి 9గంటలకు ప్రీమియర్‌కు అవకాశం ఇచ్చింది. దాని టికెట్ ధర జీఎస్టీతో కలిపి రూ.800. సినిమా విడుదల రోజు (ఈ నెల 25) నుంచి అక్టోబరు 4 వరకు టికెట్ ధరల పెంపునకు వీలు కల్పించింది. సింగిల్ స్క్రీన్స్‌లో రూ.100 (జీఎస్టీతో కలిపి), మల్టీప్లెక్స్‌ల్లో రూ.150 (జీఎస్టీతో కలిపి) పెంచుకునేందుకు అనుమతి ఇచ్చింది. కాగా ఓజీ సినిమా టికెట్ల పెంపునకు అనుమతులిచ్చిన తెలంగాణ ప్రభుత్వానికి ఓజీ నిర్మాత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పవన్ అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు కూడా ఓజీ మూవీ కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. రన్ రాజా రన్, సాహెూ చిత్రాలతో ఆకట్టుకున్న సుజిత్ ఈ మూవీకి దర్శకత్వం వహించారు. ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటించింది. ప్రకాశ్ రాజ్, శ్రియా రెడ్డి, అర్జున్ దాస్, ఇమ్రాన్ హష్మీ, వెంకట్ తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే ఓజీ సినిమా నుంచి రిలీజైన గ్లింప్స్, సాంగ్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఫైర్ స్టోమ్ సాంగ్ యూట్యూబ్ రికార్డులను తిరగరాసింది. ఆ తర్వాత రిలీజైన మెలోడీ సాంగ్, లేటెస్ట్ గా వచ్చిన గన్స్ అండ్ రోజెస్ సాంగ్ కూడా ఫ్యాన్స్ కు తెగ నచ్చేశాయి. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఓజీ విజయ దశమి కానుకగా సెప్టెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.





## పెద్దల మాట బంగారు బాట.. చిన్న చిట్కాతో ఇన్ని లాభాలా.

చిన్నప్పుడు మన అమ్మమ్మలు, అమ్మలు రోజూ ఉదయాన్నే నానబెట్టిన బాదంపప్పులు తినమని బలవంతం చేసేవారు. ఇవి తింటే చదువు బాగా వస్తుంది, అన్నీ గుర్తుంటాయి అని చెప్పేవారు. ఇవి కేవలం మాటలే కాదు. మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేసేవి. అవును.. బాదంపప్పులు మన ఆరోగ్యానికి చాలా మంచివి. వాటిలో ప్రోటీన్లు, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వాటిని నానబెట్టి తింటే ప్రయోజనాలు రెట్టింపు అవుతాయి.

నానబెట్టిన బాదంపప్పులు తినడం వల్ల కలిగే అద్భుత ప్రయోజనాలు:

మెదడు పనితీరు

బాదంలో విటమిన్ %జు%, మెగ్నీషియం, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవన్నీ మన మెదడుకు చాలా అవసరం. రోజూ 4-5 నానబెట్టిన బాదంపప్పులు తింటే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. చదువుకునే వారికి ఇది చాలా ఉపయోగపడుతుంది.

జీర్ణక్రియజి

బాదంపప్పులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నానబెట్టిన బాదంలో ఉండే ఎంజైమ్‌లు ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చేస్తాయి. దీనివల్ల మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలు తగ్గుతాయి.

బరువు తగ్గడం

బరువు తగ్గాలనుకునేవారికి నానబెట్టిన బాదంపప్పులు ఒక అద్భుతమైన ఆహారం. ఇందులో ఉండే ఫైబర్ కారణంగా ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది, దాంతో అతిగా తినడం తగ్గుతుంది. అంతేకాకుండా ఇది మన జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

రోగనిరోధక శక్తి


నానబెట్టిన బాదంపప్పులు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. బాదంలో ఉండే ఖనిజాలు, విటమిన్లు మన శరీరాన్ని వైరల్ వ్యాధుల నుంచి కాపాడతాయి.

్క్తిజి

మీరు రోజంతా అలసిపోయినట్లు, నీరసంగా ఉన్నట్లయితే ఉదయం పూట నానబెట్టిన బాదం తినడం మంచిది. ఇందులో ఉండే పోషకాలు రోజంతా మిమ్మల్ని శక్తివంతంగా ఉంచుతాయి.

చర్మం, జుట్టు ఆరోగ్యం

బాదంపప్పులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ %జు% చర్మంపై ముడతలు, సన్నని గీతలను తగ్గిస్తాయి. దీనివల్ల చర్మం సహజంగా మెరుస్తుంది. అలాగే ఇందులో ఉండే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, మెగ్నీషియం జుట్టును పొడవుగా, బలంగా, మరియు నల్లగా పెంచడంలో సహాయపడతాయి. నానబెట్టిన బాదంపప్పులు తినడం వల్ల జుట్టు మెరిసేలా ఉంటుంది.



## మటన్ ఎక్కువగా తింటున్నారా.. అసలు విషయం తెలిస్తే షాకే..

మటన్ అంటే చాలామందికి ఇష్టమైన ఆహారం. దాని రుచి, పోషకాల కారణంగా దీనిని ఎక్కువగా తింటుంటారు. కానీ ఎర్ర మాంసాన్ని దానిని అతిగా తీసుకుంటే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల జరిగిన కొన్ని పరిశోధనలు ఈ విషయంలో మరింత ఆందోళన కలిగించే విషయాలను వెల్లడించాయి.

ఎర్ర మాంసం అంటే ఏమిటి?

గొడ్డు మాంసం, దూడ మాంసం, పంది మాంసం, గొర్రె, మేక మాంసం వంటి జంతువుల నుండి వచ్చే మాంసాన్ని ఎర్ర మాంసం అంటారు. దీనికి ఎరుపు రంగు రావడానికి కారణం మయోగ్లోబిన్ అనే ప్రోటీన్.

పోషకాల గని.. కానీ..

ఎర్ర మాంసంలో విటమిన్ బి12, ఐరన్, జింక్, బి-విటమిన్లు వంటి ఎన్నో ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఇది శరీరానికి సులభంగా లభించే అధిక-నాణ్యత ప్రోటీన్‌కు కూడా మంచి మూలం. సుమారు 28 గ్రాములు మాంసంలో 7 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. అందుకే ఆరోగ్యకరమైన ఆహారంలో భాగంగా దీనిని అప్పుడప్పుడు తీసుకోవడం మంచిది.

ఎర్ర మాంసం వల్ల కలిగే ప్రమాదాలు:

పోషకాలు ఉన్నప్పటికీ ఎర్ర మాంసాన్ని వారానికి ఒకసారి మాత్రమే తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ప్రాసెస్ చేసిన మాంసాలైన హామ్, బేకన్, సలామీ వంటి వాటిలో సంతృప్త కొవ్వులు, సోడియం ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు, టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతాయి.

గుండె జబ్బులు: ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం పరిశోధన ప్రకారం.. రోజుకు 50 గ్రాముల ప్రాసెస్ చేసిన ఎర్ర మాంసం తినేవారిలో గుండె జబ్బుల ప్రమాదం 18 శాతం పెరుగుతుంది.

## ఒమన్‌పై బ్యాటింగ్‌కు దిగని కెప్టెన్ సూర్య..! కారణం ఇదే

ఆసియా కప్ 2025లో భాగంగా ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. ఓపెనర్ అభిషేక్ శర్మ ఎప్పటిలాగే అదిరిపోయే స్టార్ అందించాడు. కేవలం 15 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులతో 38 పరుగులు సాధించాడు. అయితే మరో ఓపెనర్ శుబ్‌మన్ కేవలం 5 పరుగులు మాత్రమే చేసి ఫెయిల్ అయ్యాడు. ఇక వన్ డౌన్‌లో రావాల్సిన సూర్య తన ప్లేస్‌ను సంజు శాంసన్‌కు ఇచ్చాడు.

అయితే కెప్టెన్ తన కోసం చేసి త్యాగానికి న్యాయం చేస్తూ సంజు శాంసన్ హాఫ్ సెంచరీతో చెలరేగాడు. 45 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులతో 56 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. అయితే తన వన్ డౌన్‌ను శాంసన్‌కు ఇచ్చిన సూర్య తర్వాత అయిన బ్యాటింగ్‌కు వస్తాడని అనుకుంటే.. టీమిండియా 8 వికెట్లు కోల్పోయిన కూడా క్రీజ్‌లోకి రాలేదు. చివరికి హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్ కూడా బ్యాటింగ్‌కు వచ్చారు. కానీ కెప్టెన్ సూర్య మాత్రం బ్యాటింగ్‌కు రాలేదు. ఇది క్రికెట్ అభిమానులకు కాస్త షాకింగ్‌గా అనిపించింది.

ఇది నామామాత్రపు మ్యాచ్ అని మిగతా బ్యాటర్లకు బ్యాటింగ్ ప్రాక్టీస్‌కు అవకాశం ఇచ్చాడని అనుకోవచ్చు. కానీ, తాను రాకుండా బౌలర్లను కూడా బ్యాటింగ్‌కు పంపడం ఎవరికీ అర్థం కాలేదు. అయితే గత రెండు మ్యాచ్‌ల్లో నాటౌట్‌గా నిలిచిన సూర్య.. తనకు కావాల్సినంత బ్యాటింగ్ ప్రాక్టీస్ లభించిందని భావించి, మిగతా వారికి అవకాశం ఇచ్చాడని క్రికెట్ నిపుణులు అంటున్నారు. పైగా ఈ ఆదివారం పాకిస్థాన్‌తో సూపర్ ఫోర్ మ్యాచ్ ఉంది. ఆ మ్యాచ్‌కు కేవలం ఒక్క రోజు మాత్రమే గ్యాప్ ఉండటంతో సూర్య రెస్ట్ తీసుకున్నట్లు అర్థం చేసుకోవచ్చు.




## పోరాడి ఓడిన ఒమన్.. టీమిండియాకు హ్యాట్రిక్ విక్టరీ!

ఆసియా కప్ 2025లో భాగంగా శుక్రవారం ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించింది. ఈ గెలుపుతో గ్రూప్ ఏలో ఓటమి ఎరుగని జట్టుగా సూపర్ ఫోర్‌కు వెళ్లింది. యూఏఈ, పాకిస్థాన్, ఒమన్ జట్లపై టీమిండియా హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసింది. కాగా, టీమిండియాకు ఒమన్ గట్టి పోటీనే ఇచ్చింది. ముఖ్యంగా బ్యాటింగ్‌లో ఆల్‌మోస్ట్ టీమిండియా ఇచ్చిన టార్గెట్‌కు చాలా దగ్గరగానే వచ్చింది. కేవలం 21 పరుగుల తేడాతో ఓడిపోయింది. పైగా టీమిండియా బౌలర్లు ఒమన్ బ్యాటర్లను నలుగురిని మాత్రమే ఔట్ చేయగలిగారు.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. సంజు శాంసన్ 45 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులతో 56 పరుగులు చేసి రాణించాడు. ఓపెనర్ అభిషేక్ శర్మ 15 బంతుల్లో 5 ఫోర్లు, రెండు సిక్సులతో 38 పరుగులు చేసి దడదడలాడించాడు. అలాగే అక్షర్ పటేల్ 26, తిలక్ వర్మ 29 రన్స?తో పర్వాలేదనిపించారు. మిగిలిన బ్యాటర్లు పెద్దగా రాణించలేదు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మిగతా వారికి అవకాశం ఇస్తూ అతను బ్యాటింగ్‌కు రాలేదు. ఒమన్ బౌలర్లలో షా ఫైసల్ 2, జితెన్ 2, అమీర్ కలీమ్ 2 వికెట్లు తీసుకున్నారు.

ఇక 189 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన ఒమన్ టీమిండియా బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంది. ముఖ్యంగా ఓపెనర్లు అయితే పవర్ ప్లేలో టీమిండియా బౌలర్లకు ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు. 20 ఓవర్లు పూర్తిగా ఆడిన ఒమన్ కేవలం నాలుగంటే నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయింది. మొత్తం 167 పరుగులు చేసి విజయానికి 21 పరుగుల దూరంలో నిలిచిపోయింది. ఒమన్ ఓపెనర్ జితేందర్ సింగ్ 33 బంతుల్లో 32, మరో ఓపెనర్ అమీర్ కలీమ్ 46 బంతుల్లో 64, వన్‌డౌన్‌లో వచ్చిన మీర్జా 33 బంతుల్లో 51 పరుగులు చేసి టీమిండియా బౌలర్లు సమర్థవంతంగా ఆడారు. ఒమన్ టాపార్డర్ పోరాటానికి అంతా ఫిదా అయ్యారు. అయితే చివర్లో భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఒమన్‌కు ఓటమి తప్పలేదు. మొత్తంగా ఈ ఆసియా కప్‌లో టీమిండియా గ్రూప్ స్టేజ్‌లో మూడు విజయాలతో సూపర్ ఫోర్‌కు వెళ్తే, ఒమన్ మూడు ఓటములతో టోర్నీని ముగించింది.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..